## గుండె మీద చెయ్యేసుకుని నిద్రపోతున్నం



నడికూడ : ఆనాడు కాంగ్రెస్ పాలనలో భూములకు భద్రత లేకపోయేది. పట్వారీలు భూమి ఒకరిదైతే మరొకరికి పట్టా చేసేటోళ్లు. గుంట భూమికైనా ఎంతో విలువ పెరిగిం దిప్పుడు. అలాంటిది ఎకరాల కొద్ది భూమిని లంచాలు తీసుకుని తారుమారు చేసేటోళ్లు. డబ్బులున్నోళ్లు అన్యాయంగా పేదోళ్ల భూములను ఆక్రమించేటోళ్లు. గ్రామాల్లో లొల్లులు, పంచాయితీలు ఎక్కువయ్యేయి. ఈ సమస్యలు లేకుండా కేసీ ఆర్ సారు ధరణిని తీసుకుచ్చి మంచి పనిచేసిండు. తహసీల్దార్ ఆఫీసులనే రిజిస్ట్రేషన్ నిమిషాల్లో అయితాంది. హక్కుదారు వేలి ముద్ర లేనిదే భూమి మారదు. ఇప్పుడు గుండెల మీద చెయ్యేసుకుని నిద్రపోతున్నాం. ఇదంతా బీఆర్ఎస్ ప్రభుత్వం చలువే.

**- మొర్రి చేరాలు, రైతు నడికూడ**

## కాంగ్రెస్‌తో మళ్లీ చీకట్లే వస్తాయి



దామెర : రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తామంటే మళ్లీ చిమ్మ చీకట్లే వస్తాయి. రైతులకు సరిపడా కరెంటు ఉండక పంటలు ఎండిపోతయ్. 10 హెచ్‌పీ మోటారు కొనాలంటున్నరు. పంటలు పండక, చేసిన అప్పులు తీర్చలేక రైతులకు మళ్లీ కరెంటు గోసలతో ఇబ్బందులు పడుతరు. కాంగ్రెస్ రైతులను మొదటి నుంచీ ఇలానే ఇబ్బం దులు పెడుతున్నది. ఆ పార్టీకి అబద్ధాలు చెప్పే అలవాటు ఉంది. ఒకప్పుడు వారు చెప్పేదే ప్రజలు నమ్మేవారు. ఇప్పుడు అలా కాదు. సీఎం కేఆర్ రైతులకు అన్నివిధా లుగా సేవ చేస్తున్నరు. 24 గంటలు కరెంటుతో పంటలు మంచిగ పండుతున్నయ్. కాంగ్రెస్ మన రాష్ట్రంలో అడ్రస్ లేకుండా పోతుంది. మళ్లీ కేసీఆర్ సారే సీఎం అవుతారు.

**- కేతిపల్లి దేవేందర్‌రెడ్డి, రైతు, దమ్మన్నపేట**



## 'చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయం'

నడికూడ, నవంబర్ 27 : పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి గెలుపు ఖాయమని ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి తెలిపారు. విద్యా ర్థుల భవిష్యత్ కోసం ప్రతి విద్యార్థిపై రూ.1.20లక్షలు ఖర్చు చేస్తున్న సీఎం కేసీ ఆర్ విద్యార్థుల పక్షపాతి అని పేర్కొన్నారు. విద్యార్థులకు సన్న బియ్యం, అల్ప హారం, ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ లాంటి పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బీఆ ర్ఎస్ హయాంలోనే విద్యారంగం మరింత అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులు, యువత ప్రలోభాలకు గురికాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## అభిమాని పాడె మోసిన చల్లా ధర్మారెడ్డి



పాడె మోస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, నవంబర్ 27: గ్రేటర్ 15వ డివిజన్ మొగిలి చెర్ల గ్రామానికి చెందిన ముక్కెర సతీశ్ సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సతీశ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వీరాభిమాని. ఆయన పాల్గొనే ప్రతి కార్యక్ర మంలో అతడు పాల్గొనేవాడు. అంగవైకల్యం ఉన్న పట్టించుకోకుండా పార్టీలో చురుగ్గా పనిచేశాడు. సతీశ్ మృతి చెందాడనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే అతడి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంట తడిపెట్టుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఓదా ర్చారు. అంత్యక్రియల్లో పాడె మోశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మనోహర్, దొంగల రమేశ్, చింతం సదానందం, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ ఉన్నారు.



నడికూడ : నర్సక్కపల్లి గ్రామానికి చెందిన నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం : నల్లబెల్లిలో పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు



దామెర : పులుకుర్తిలో బీఆర్ఎస్ కండువా కప్పి అహ్వానిస్తున్న సర్పంచ్ అశోక్

# బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నడికూడ, నవంబర్ 27 : మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కోడెపాక సదయ్య(కాంగ్రెస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు), కోడెపాక శ్రీధర్, కోడెపాక కిషన్ ఉన్నారు.

**నల్లబెల్లి, గవిచర్లలో..**

సంగెం : మండలంలోని నల్లబెల్లి గ్రామంలోని పలు తండాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ ఎస్‌లో చేరగా నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు గులాబీ కండు వాలు కప్పి వారిని ఆహ్వానించారు. అలాగే, గవిచర్లలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆ ర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నల్లబెల్లి గ్రామం నుంచి తూర్పుతండా నుంచి అజ్మీర స్వామి, వెంకటి, రాజులు, లచ్చు, బాలరాజు, నవీన్, భీమా, మోహన్, స్వామి, సంతోష్, జనార్దన్, కోట్ల, రాజు, భిక్షపతి, మంజు, శివ, మోతీలాల్ పార్టీలో చేరారు. అలాగే, గవి చర్లలో అచ్చరాజు, ముడిద ప్రవీణ్, బోలుగొద్దు కుమా రస్వామి ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమ-శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ కొట్టం రాజు, మన్సూర్‌అలీ, పత్తిపాక రమేశ్ పాల్గొన్నారు.

**పులుకుర్తి, ల్యాదెళ్లలో..**

దామెర : మండలంలోని పులుకుర్తిలో బీజేపీ నుంచి పెళ్లి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నుంచి దుబాసి భరత్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోవిందు అశోక్ వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ల్యాదెళ్లలో తూముల రాహుల్ బీఆర్ఎస్‌లో చేరగా గ్రామపార్టీ అధ్యక్షుడు హింగె శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, వీరగొని విజ యభాస్కర్ రెడ్డి, శివగౌడ్, పచ్చిమట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి
- గ్రామాల్లో ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

పరకాల, నవంబర్ 27 : పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆమె సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సి లర్లు చందుపట్ల సుజాత, మార్క ఉమాదేవి, పసుల లావణ్య, శనిగరపు రజిని, నల్లెల్ల జ్యోతి, ఏకు రాజు, తిరుపతిరెడ్డి, దామ అనిల్, వెంకటేశ్వర్లు, బొట్ల నరేశ్, శ్రావణి పాల్గొన్నారు.

**ఆత్మకూరు మండలంలో..**

ఆత్మకూరు : హౌసుబుజుర్గు, కటాక్షపురంలో ధర్మారెడ్డి సతీ మణి చల్లా జ్యోతి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. సర్పంచ్ రబియాబీహుస్సేన్, ఉపసర్పంచ్ గుండెబోయిన లావణ్యా బాలకృష్ణ, మహేందర్, భిక్షపతి పాల్గొన్నారు. కాగా, ఆత్మకూరులో 400 మంది యువకులతో ర్యాలీ నిర్వహిం చారు. వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, వంగాల భగవన్‌రెడ్డి, పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఊరుగొండలో..**

దామెర : మండలంలోని ఊరుగొండలో వైస్ ఎంపీపీ జాకీ ర్అలీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కునాటి సునీల్‌రెడ్డి, ఉపసర్పంచ్ విద్యాసాగర్, మాజీ సర్పంచ్‌లు జక్కుల రాణీరవీందర్, మల్లాడి రాజిరెడ్డి, జన్ను కమలాకర్, పెండ్యాల మధుకర్‌రెడ్డి, ఇట్టెబోయిన కుమారస్వామి, అశోక్, జన్ను విజయ్, కన్నెబోయిన ఎల్లయ్య, జన్ను సాంబయ్య, అక్కెళ్ల ప్రశాంత్, అర్జున్, పోలెపాక సతీశ్, సంపత్, పైండ్ల శ్రీని వాస్, సుమన్, కిరణ్, అరుణ్, సంకెళ్ల సంపత్, మాజీ ఎంపీ టీసీ మల్లారెడ్డి, కమలాకర్, వినయ్ పాల్గొన్నారు.

**నడికూడ మండలంలో..**

నడికూడ : మండల కేంద్రం 35వ బూత్‌లో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, నర్సక్కపల్లిలో 20వ బూత్ కన్వీనర్ వరికెల రాజు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పం చేరాలు, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీశ్‌రావు, గ్రామ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, కార్యదర్శి రావుల కిషన్, ఉపసర్పంచ్ కిన్నెర మణి, నర్సక్కపల్లి ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మారావు, రాజేరు, మర్లపల్లి రాజయ్య, సురావు కిషన్, మోడె మోహన్ రావు, జింక జువ్వ ఎల్లస్వామి, కొడగాని రాజు పాల్గొన్నారు.

**గీసుగొండ మండలంలో..**

గీసుగొండ/సంగెం : గీసుగొండ మండలంలోని విశ్వనాథ పురం, కొమ్మాల, నందనాయక్‌తండాల్లో సర్పంచ్‌లు అంకతి నాగేశ్వర్‌రావు, వీరాటి కవిత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో జూలూరి లెనిన్, గుగులోత్ రాజు, వీరేం దర్, రాజ్‌కుమార్, మోతీలాల్, రమేశ్, వేణు, వీరాటి రవీంద ర్‌రెడ్డి, గడ్డమీది కుమారస్వామి, చల్లా కృష్ణారెడ్డి, వెంకట్, తిరు పతి, రమేశ్, కొడం కుమారస్వామి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, సంగెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు.



పరకాల : పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి



ఖిలావరంగల్ : గాడిపల్లిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సదానందం

**గాడిపల్లిలో..**

ఖిలావరంగల్ : గ్రేటర్ 17వ డివిజన్ గాడిపల్లిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు జన్నుపాల రాంబాబు ఆధ్వర్యంలో కార్పొరే టర్ గద్దె బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతం సదానందం ప్రచారం నిర్వహించారు. గ్రామ ఇన్‌చార్జి సోల్తీ భూమాత, సోల్తీ నరేందర్, పసునూరి వీరస్వామి, మేకల శ్రీను, గాడుదుల మధు, నిలుట్ల సదానందం, విలాసాగరపు సారయ్య, పసు నూరి సూరయ్య, భాస్కర్, రమేశ్, కుమారస్వామి పాల్గొన్నారు.



ఆత్మకూరు : మండల కేంద్రంలో కారు గుర్తుకే ఓటు వేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గీసుగొండ : విశ్వనాథపురం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామెర : ఊరుగొండ గ్రామంలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, నాయకులు



సంగెం : వెంకటాపురం గ్రామంలో నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు